RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6ఆదివారం24 నవంబర్ 2024 Digital Edition

## నీలాంటి వాళ్లు చాలా మంది కొట్టుకుపోయారు



మన సాక్షి గొంతుక డెస్క్ సొంత నియోజకవర్గం కొడంగల్.. సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో రేవంత్ రెడ్డి, అతడి సోదరులు రెచ్చిపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు.కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతుల ఆందోళనలో కుట్రపూరితంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలులో ఉన్న పట్నం నరేందర్ రెడ్డిని శనివారం కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ బృందం కలిసింది. ములాఖత్‌లో నరేందర్ రెడ్డితో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనపై మండిపడ్డారు.రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరి కారణంగా చేయని తప్పునకు నరేందర్ రెడ్డి జైలులో ఉన్నారు. కొడంగల్‌లో దళిత, గిరిజన, బహుజన భూములు గుంజుకొని అక్కరలేని ఫార్మా విలేజ్‌ను రుద్దుతున్నారు' అని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులు జైల్లో ఉన్నారని గుర్తుచేశారు. 'కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారు' అని రేవంత్ రెడ్డి సోదరులపై మండిపడ్డారు.'కొడంగల్‌లో అర్ధరాత్రి పూట ఇళ్లపై పడి మహిళలు.. పిల్లలపై అరాచకాలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డిని వేధించి క్షోభపెట్టడంతో అవమానంగా భావించి ఆయన ఆత్మహత్య చేసుకున్నారు' అని మాజీ మంత్రి కేటీఆర్ వివరించారు. 'గతంలో మేము అధికారంలో ఉన్నాం. ఎప్పుడైనా ఇలాంటి ఘటనల గురించి విన్నామా?' అని ప్రశ్నించారు.



## తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు.తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.





## ప్రశాంత్ కిషోర్ కు భారీ ఎదురుదెబ్బ

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అక్టోబర్ 2న జన్ సూరజ్ పేరుతో రాజకీయ పార్టీ ని ప్రారంభించిన విషయం తెలిసిందే.అయితే పార్టీ మొదటి సారిగా బిహార్ ఉపఎన్నికల్లో పోటీ చేసి దారుణంగా విఫలమైంది. రాష్ట్రంలోని 4 అసెంబ్లీ స్థానాలకు జరిగిన బైపోల్స్‌లో జన్ సూరజ్ పార్టీ అభ్యర్థులంతా ఓటమి పాలయ్యారు. ఆయన పార్టీ మూడు స్థానాల్లో మూడో స్థానంలో, ఒక స్థానంలో నాలుగో స్థానంలో నిలిచింది. జన్ సూరజ్ అభ్యర్థులకు బెలగంజ్ లో 17,285 ఓట్లు, రామ్‌గఢ్‌లో 6,513, తరారీలో 5,592, ఇమామ్‌గంజ్‌లో 37,103 ఓట్లు వచ్చాయి. ఈ నాలుగు స్థానాల్లోనూ ఎన్డీఏ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో ప్రశాంత్ కిషోర్ కు భారీ ఎదురుదెబ్బ తగిలినట్టు అయింది. గత పదేళ్లలో అనేక పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ సొంతంగా పార్టీ పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే బిహార్‌లో సుదీర్ఘ పాదయాత్ర తర్వాత పార్టీని స్థాపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు హామీలు సైతం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే జన్ సూరజ్ తదుపరి ప్రభుత్వాన్ని చూడాలనుకుంటే, ప్రస్తుతం జరగనున్న బైపోల్స్‌లోని నాలుగు స్థానాల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే ప్రజలు మాత్రం ఆయనకు భారీ షాక్ ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ప్రశాంత్‌కు అవకాశం ఇచ్చే ఆలోచనలో బిహార్ ప్రజలు లేరని పలువురు భావిస్తున్నారు. ఈ ఘోర పరాజయం తర్వాత బిహార్‌లో ప్రశాంత్ కిషోర్ తదుపరి రాజకీయ భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతుల కార్యక్రమాన్ని బహిరంగ సభలా కాకుండా వారికి అవగాహన కల్పించే రైతు సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆధునిక సాగు పద్ధతులు, మెళకువలపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.వ్యవసాయ శాఖ, ఈ నెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సు వంటి అంశాలపై ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ..సదస్సులో రాష్ట్రంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునిక పరికరాల వినియోగం, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్ల వాడకం వంటి సాంకేతిక పరికరాలన్నింటినీ సదస్సు నిర్వహించే చోట ప్రయోగాత్మకంగా ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని అన్నారు.విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడే విధంగా ఇటీవలి కాలంలో వివిధ కంపెనీల వినూత్న ఉత్పాదనలన్నీ స్టాళ్లలో ఉంచేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.రైతుల్లో అవగాహన పెంచడానికి వీలుగా సదస్సును ఒకరోజు కాకుండా 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేలా స్టాళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలని%ొ% తద్వారా రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు ఉపయోగపడాలని సీఎం సూచించారు.

## రాహుల్ రికార్డు బ్రేక్ చేసిన ప్రియాంక

మన సాక్షి గొంతుక డెస్క్ గాంధీ కుటుంబం నుంచి మరొకరు పార్లమెంట్ కు ఎంపికయ్యారు. పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే ప్రియాంక గాంధీ భారీ మోజార్టీతో విజయం సాధించారు. వాయనాడ్ లో తన అన్న రాహుల్ సాధించిన మెజార్టీని అధిగమించారు.4 లక్షల 4 వేల 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ బీజేపీ మూడో స్థానానికి పరిమితం అయింది. ఇప్పటికే తల్లి సోనియా, అన్న రాహుల్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. కాగా, ఇప్పుడు ప్రియాంక అదే కుటుంబం నుంచి మూడో వ్యక్తిగా కలిసి పార్లమెంట్ కు వెళ్లనున్నారు.ప్రియాంక గాంధీ పార్లమెంట్ కు ఎంపికయ్యారు. తన అన్న రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ స్థానం నుంచి ప్రియాంక విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి ఎల్డీఎఫ్ అభ్యర్థి పైన 4 లక్షల 4 వేల 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎల్డీఎఫ్ అభ్యర్థి సత్యన్ రెండో స్థానంలో, బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ మూడో స్థానంలో నిలిచారు. అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన ప్రియాంక ఇప్పుడు పార్లమెంట్ కు ఎన్నిక కావటంతో కొత్త పాత్ర పోషించనున్నారు. 2019 జనవరిలో ప్రియాంక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి పార్టీ గెలుపు కోసం పార్లమెంట్, అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారానికే పరిమితం అయ్యారు.ఇప్పుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ లో గాంధీ కుటుంబం పట్టు కొనసాగించే ఆలోచనతో పోటీ చేసారు. వాయనాడ్ ప్రజలు సైతం గాంధీ కుటుంబం పై తమ అభిమానం మరో సారి చాటుకున్నారు. ఈ విజయం తో వాయనాడ్ గాంధీ కుటుంబం అడ్డగా మారింది. కొద్ది నెలల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్‌లో నుంచి సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పుడు ప్రియాంక ఆ మెజార్టీని అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పారు. ఇక, ఇప్పుడు తల్లి సోనియా రాజ్యసభ సభ్యురాలిగా.. సోదరుడు రాహుల్ లోక్ సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఇప్పుడు ఆ ఇద్దరితో కలసి పార్లమెంట్ కు వెళ్లనున్న ప్రియాంక లోక్ సభలో రాహుల్ కు తోడుగా నిలవనున్నారు.



# 26 కోట్ల రూపాయల నిధులతో

## మెదక్ కు నర్సింగ్ కళాశాల మంజూరు

### మెదక్ నియోజక వర్గానికి నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

### రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి

### మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



మెదక్ నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను మంజూరు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో ఆనాటి ప్రభుత్వం కొబ్బరికాయలు కొట్టి మమా అనిపించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 26 నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను మంజూరు చేయడం జరిగిందని, అందులో మెదక్ నియోజక వర్గం కు 1 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని ఆయన పేర్కొన్నారు.రోడ్డుప్రమాదాలను అరికట్టాలి.....మెదక్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఆయన పట్టణంలోని పిల్లికొట్టాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఆయన పేర్కొన్నారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## ఐదవ రోజు విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం

### కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభం

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,

కల్వకుర్తి, నవంబర్ 23మన సాక్షి గొంతుక)

కల్వకుర్తి నియోజకవర్గంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. శనివారం ఈ శిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు %ూూఖ జూూ% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత కంటి వైద్య సేవలను అందించడం ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరంలో ఇప్పటివరకు 3500 మందికి సేవలు అందించామని, 2500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 1800 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని





వివరించారు. కంటి శుక్లాల ఆపరేషన్ కోసం 100 మందికి పైగా సెలెక్ట్ అయ్యారని, ఈ నెల 27 వరకు ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.ఆపరేషన్ల ప్రక్రియ: 30 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తయ్యాయి.27 నవంబర్ వరకు విడతల వారీగా ఆపరేషన్లు కొనసాగుతాయి.25 నవంబర్ సోమవారంతో కంటి పరీక్షలు ముగియనున్నాయి.విజన్ 2028:సుంకిరెడ్డి, పేర్కొన్నదేమిటంటే, వచ్చే నాలుగేళ్లలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విశేష సేవలు అందించేందుకు కృషి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్ర శేఖర్ గారు కూడా పాల్గొని శిబిరాన్ని సందర్శించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:రచ్చ శ్రీరాములు, జైపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మైసయ్య, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, ఇమ్రాన్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, మల్లయ్య, రఘు, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను, నరేష్, మహేష్, కాకిశివ, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.సంక్షిప్తం:ఈ శిబిరం కంటి సంబంధిత వైద్య సేవలు అందించడంలో నిరుపేదలకు మేలైన అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కల్వకుర్తి నియోజకవర్గంలో వైద్య రంగంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభించనుంది.

# దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ డీకే అరుణ

### తెలంగాణలో దేవాలయాలలో సీసీ కెమెరాలను

### ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన

### "దేవాలయాల జోలికొస్తే ఊరుకునేది లేదు" - ఎంపీ డీకే అరుణ

షాద్ నగర్, నవంబర్ 23 (మన సాక్షి గొంతుక )



షాద్ నగర్ పట్టణంలోని జానంపేట బస్వన్న దేవాలయంలో శివలింగం ధ్వంసమైన ఘటనపై ఎంపీ డీకే అరుణ శుక్రవారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.ఆమె పేర్కొన్నదేమిటంటే, "హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణలో ఇన్ని దాడులు జరుగుతుండడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజల ముందు స్పష్టంగా చెప్పాలి. దేవాలయాలపై ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అత్యవసరం."ఎంపీ అరుణ, పోలీసు అధికారులను కలుసుకుని ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, ఆకుల ప్రదీప్, చెట్ల వెంకటేష్, భూపాల చారి, మోహన్ సింగ్, మనోహర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కుడుముల బాలరాజ్, మురళి, వెంకటేష్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొడల వెంకటేష్, మహేష్, గణేష్, కాసజు శివ, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎంపీ అరుణ హిందువుల భక్తి స్థలాలపై జరుగుతున్న దాడులను సీరియస్‌గా తీసుకోవాలని, ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

# స్వామి వారి ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా - ఎంపీ అరుణమ్మ

### సంజీవపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

కొందుర్గు మండలం, నవంబర్ 23(మన సాక్షి గొంతుక )



కొందుర్గు మండలంలోని వెంకిరాల సంజీవపురం గ్రామంలో పురాతన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సామూహిక వ్రతాల పూజ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ,హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.పురాతన దేవాలయం చరిత్ర:ఆలయ చరిత్ర, పరిపాలనా విశేషాలు గురించి ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ వారికి వివరించారు. స్వామి వారి ఆలయానికి అవసరమైన అభివృద్ధి పనులకు తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ అరుణమ్మ,హామీ ఇచ్చారు.సన్మానం:ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ అరుణమ్మ వారికీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, భూపాల చారి, శివారెడ్డి, ప్రభులింగం, లక్ష్మీకాంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మచ్చ సుధాకర్ రావు, కాటం రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గారి పర్యటన ఆలయ అభివృద్ధికి కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.

# భవన నిర్మాణ కార్మికులకు ఐదు

### రూపాయల భోజనాన్ని అమలు చేయాలి: నర్రగిరి

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్, భవన నిర్మాణ కార్మికుల కోసం ఐదు రూపాయల భోజన పథకాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆందోళన కారణాలు:శంషాబాద్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులు గంటల తరబడి రోడ్డు పైన పనుల కోసం ఎదురు చూస్తున్నారు.తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిమాండ్లు:కార్మికులు ఉండడానికి షెడ్డులు నిర్మించాలి.టాయిలెట్స్, మంచినీటి సదుపాయం కల్పించాలి. భవన నిర్మాణ కార్మికులకు ఐదు రూపాయల భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.ప్రభుత్వానికి హెచ్చరిక:నర్రగిరి తన ప్రకటనలో ప్రభుత్వాన్ని లిహెచ్చరిస్తూ:రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, భవన నిర్మాణ కార్మికులతో కలిసి శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు."కార్మికుల హక్కుల కోసం పోరాడడం అనివార్యం" అని నర్రగిరి స్పష్టం చేశారు.ఈ డిమాండ్లను మున్సిపల్ అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిశీలించి అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

# ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలి:

### ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్



మనసాక్షిగొంతుకప్రతినిధిశంకర్‌పల్లి:



ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ఆసుపత్రులు మెరుగుపరచాలని సూచించారు. పని గంటలలో అందుబాటులో ఉండాలన్నారు. సిజేరియన్స్, సి సెక్షన్ తగ్గించాలి. అన్ని రకాల మందులు వాడాలి. యాంటీబయాటిక్స్ వాడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# దేవాలయాలపై దాడులు: హిందూ సంఘాల ఆందోళన షాద్‌నగర్‌లో రాస్తారోకో, ధర్నా నిర్వహణ

## ఫరూఖ్‌నగర్ బసవన్న దేవాలయ ఘటనపై ఆగ్రహం
## నిందితులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్

షాద్‌నగర్, నవంబర్ 23(మన సాక్షి గొంతుక

ఫరూఖ్‌నగర్ బసవన్న ఆలయంలో శివలింగం ధ్వంసం ఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హిందూ సంఘాలు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో భారీ ఆందోళన చేపట్టాయి. భజరంగ్ దళ్ పిలుపు మేరకు విశ్వహిందూ పరిషత్ (%ఎచ్‌పీ%), హిందూ వాహిని, మరియు ఇతర హిందూ సంఘాల కార్యకర్తలు రాస్తారోకో చేపట్టి మానవహారం నిర్వహించారు.నాయకుల వ్యాఖ్యలు:ఈ సందర్భంగా కొత్తకోట ధర్మశాస్త్ర పీఠాధిపతి శివానంద స్వామి గారు, హిందూ సంఘాల పలువురు నాయకులు మాట్లాడుతూ:"దేవాలయాలపై దాడులు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి" అని తెలిపారు."రెండు రోజులుగా ఘటన జరిగినా, నిందితులను పట్టుకోలేకపోవడం ప్రభుత్వం వైఫల్యం" అని విమర్శించారు."దుండగులను గుర్తించినప్పటికీ, మతిస్థిమితం లేని వారిగా ముద్ర వేయడం హిందువులను అవమానించడమే" అన్నారుప్రభుత్వంపై విమర్శలు:వక్తలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ:"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే హిందూ దేవాలయాలపై దాడులు విపరీతంగా పెరిగాయి" అన్నారు."సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోవడం లేదు" అని ఆరోపించారు."పోలీసులను కేవలం సభలకు, బందోబస్తులకు మాత్రమే వినియోగిస్తున్నారు" అని విమర్శించారు.హిందూ సంఘాల డిమాండ్లు:1. దేవాలయాలపై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి.2. హిందూ దేవాలయాలకు భద్రత కల్పించాలి.3. హిందువుల మనోభావాలను కాపాడేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.భారీ పాల్గొనడం:ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు, యువకులు, మరియు హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూ దేవాలయాలను కాపాడేందుకు అవసరమైతే హిందువులంతా ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ర్యాలీకి పోలీసుల అడ్డంకి:హిందూ సంఘాల ర్యాలీకి పోలీసులు అడ్డంకులు సృష్టించడం పట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "దుండగులపై చర్యలు తీసుకోకుండా, హిందువులపై ఆంక్షలు పెట్టడం బాధాకరం" అని చెప్పారు.ఈ ఆందోళన ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకు చేపట్టిన మొదటి చర్యగా హిందూ సంఘాలు పేర్కొన్నాయి.



# ప్రియాంక గాంధీకి
## హృదయపూర్వక శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రతినిధి





నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం వయనాడు లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ఘన విజయం సాధించి లోక్ సభలో తొలిసారి అడుగుపెట్టనున్న ప్రియతమ నేత కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఎడవల్లి వల్లబ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ యువజన కాంగ్రెస్

## చేవెళ్లలో బీజేపీ నేతల సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:



మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం ఆధ్వర్యంలో చేవెళ్లలో శనివారం బానసంచకాల్చి, నేతలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కూటమిని ప్రజలు తిరస్కరించారని, మరోసారి ఎన్డీఏ కూటమికి ప్రజలు అధికారం కట్టబెట్టారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## లోక్సభ ఉప ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక నాగార్జునసాగర్‌నియోజకవర్గం ప్రతినిధినాగార్జునసాగర్ నియోజకవర్గం, నాగార్జున సాగర్,వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికలో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి.



## మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి మహాయుతి విజయం సాధించడంతో బిజెపి మల్యాల మండల నాయకుల సంబరాలు...

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి





మహారాష్ట్ర లో బిజెపి మహాయుతి విజయంతో మల్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్లో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించి టపాసులు కాల్చి, మిఠాయి లు పంచిన బీజేపీ నాయకులు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర లో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించిన%శీ%దుకు మరాఠ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారులిఈ కార్యక్రమంలో . ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. గాజుల మల్లేశం. పిల్లి రాజశేఖర్. సామ మైపాల్. జనగం రాములు. పంబాల గంగాధర్. అంకం చందు. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. నక్క ఆనందం. పోరండ్ల మహేష్. దిండిగాల శ్రీనివాస్. బాల గంగాస్వామి. చిన్న సందీప్. గుర్రం శ్రీధర్. అలువల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ సత్య సాయిబాబా
# 99వ జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబరు 23:




కోరుట్ల పట్టణం లోని శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ కల్లూరు రోడ్డు రైల్వే కోరుట్ల శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీశ్రీ సత్య సాయిబాబా వారి 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు, కృష్ణారావు లు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సత్య సాయి మందిర భూదాత వేముల మాణిక్య లక్ష్మీబాయి లను ఘనంగా సత్కరించారు.పూజా మందిర హాల్ దాత చింత రూపాలత – అశోక్ లను అభినందించారు.ఈ మందిర హాల్ ను జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి మహా అన్నదానంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోకౌన్సిలర్లు నాయకులు శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేముల మాణిక్యం, మరియు జీవిత ట్రస్టీస్ గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, గోనే సదానందం నేత అడ్వకేట్, కడకుంట్ల సదా శివరాజ్ అడ్వకేట్, చింతా రూపలత, చింత అశోక్ , శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ చిద్రాల అశోక్, సత్యసాయి సమితి సభ్యులు, భక్త బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## కారాటే మాస్టారు మాతృమూర్తి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించిన హై కోర్ట్ అడ్వకేట్ ఎ.కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





మన సాక్షి గొంతుక నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రతి నిధి

నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమానూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన కారాటే మాస్టారు, నవతెలంగాణ రిపోర్టర్ పోతుగంటి శ్రీనివాస్ మాతృమూర్తి పోతుగంటి వెంకమ్మ ప్రమాదపుశాత్తు మరణించినారు అట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానూభూతి తెలియజేసి, అంతిమయాత్రలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్, ఎ.కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ వారితోపాటు తుమ్మడం ఎపిటిసి యాదయ్య, సాగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదాసు విక్రమ్, గంగుల లింగరాజు యాదవ్,ఆర్య కొయ్యల, పోతుగంటి వెంకన్న,కలకొండ మహేష్, జానీ, మందా రమేష్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్, శేఖర్ గౌడ్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో హైదరాబాద్

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి



హలో మాల చలో హైదరాబాద్ డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ రూపొందించిన పోస్టర్ ని జగిత్యాల జిల్లా మాల్యాల మండల మాల మహానాడు కమిటీ అధ్యక్షులు ముద్దమల్ల.స్వామి మరియు మండల కమిటీ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల మాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగిందని మండల అధ్యక్షులు ముద్దమల్ల స్వామి తెలిపారు.

## ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీకి హృదయపూర్వక శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక నవంబర్ 23 ( గంగారం)

వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికలో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన గంగారం మండల ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య

## ఘనంగా శ్రీ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలు




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబరు 23: కోరుట్ల పట్టణం లోని శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ కల్లూరు రోడ్డు రైల్వే కోరుట్ల శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీశ్రీ సత్య సాయిబాబా వారి 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు, కృష్ణారావు లు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సత్య సాయి మందిర భూదాత వేముల మాణిక్య లక్ష్మీబాయి లను ఘనంగా సత్కరించారు.పూజా మందిర హాల్ దాత చింత రూపాలత – అశోక్ లను అభినందించారు.ఈ మందిర హాల్ ను జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి మహా అన్నదానంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోకౌన్సిలర్లు నాయకులు శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేముల మాణిక్యం, మరియు జీవిత ట్రస్టీస్ గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, గోనే సదానందం నేత అడ్వకేట్, కడకుంట్ల సదా శివరాజ్ అడ్వకేట్, చింతా రూపలత, చింత అశోక్ , శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ చిద్రాల అశోక్, సత్యసాయి సమితి సభ్యులు, భక్త బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీకి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

వయనాడ్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపుపొందారు. దీనిపై దేశ వ్యాప్తంగా ప్రియాంకకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ శనివారం ఆమెకు శుభాకాంక్షలు చెప్పారు. వయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీకి మించి ప్రియాంక గాంధీకి రికార్డు మెజారిటీ కట్టబెట్టారని, కాంగ్రెస్ తో పాటు గాంధీ కుటుంబానికి అండగా నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు.

## బిబిజి సంస్థ వారి బంగారు తల్లి ప్రేరణ కార్యక్రమం



మన సాక్షి గొంతుక జగిత్యాల నవంబర్ 23:జగిత్యాల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఓల్డ్ హైస్కూల్ పాఠశాలలో బిబిజి సంస్థ ఆధ్వర్యంలో బంగారు తల్లి ప్రేరణ కార్యక్రమంను మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ కొలగాని నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థినిలు అందరికీ వారి యొక్క భవిష్యత్తు ఏ విధంగా ఉండాలి, స్టడీ స్కిల్స్ గురించి వివరిస్తూ ఉన్నత స్థానానికి ఏ విధంగా ఎదగాలి ఏ విధంగా చైతన్యం కావాలి భవిష్యత్తులో వారు దేశానికి సేవ చేయడానికి ముందుకు రావాలని పిల్లలందరిని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ మాట్లాడుతూ బంగారు తల్లి ఫౌండేషన్ వారు ఒక మంచి ప్రోగ్రామ్ ని నిర్వహించినందుకు మా పిల్లల తరపున మా ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థులు వారి జీవితంలో ఏ విధంగా మార్పు చేందాలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన చేయాలని కోరారు.

# బాధిత కుటుంబాలకు కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శ

### ఆర్థిక సహాయం అందించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న






మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కట్కూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన వారి కుటుంబా సభ్యులను,వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలను జనగామ డిసిసి అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న పరామర్శించి మేమున్నామని మనో ధైర్యాన్ని నింపి, 5 కుటుంబ సభ్యుల ఒక్కొక్క కుటుంబానికి మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఆపదలో ఉన్న కార్యకర్తలను ప్రజలను ఆదుకుంటామని, చిన్నారుల చదువులకు ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన శ్వేతా వెంకన్నను అభినందిస్తూ , రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని ,పేదలకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కట్కూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నరసింహులు , గుర్రపు బాలరాజు, ఎద్దు హరీష్ ,జ్యోతిభాస్కర్, నీల రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.